క్లుప్తంగా...

నేడు కరెంట్ ఉండని ప్రాంతాలు

బోడుప్పల్: 11కేవీ ఉదయ్‌నగర్ ఫీడర్ పరిధిలో విద్యుత్ మరమ్మతుల కారణంగా శుక్రవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ మైలారం స్వామి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఈస్ట్ బృందావన్ కాలనీ, నార్త్ బృందావన్ కాలనీ, లక్ష్మినగర్, శ్రీనివాస్‌కాలనీ, సత్తిరెడ్డి కాలనీ, బొమ్మక్ బ్రదర్స్ కాలనీల్లో విద్యుత్ సరఫరా ఉండదన్నారు. అదేవిధంగా ఆంజనేయనగర్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 6 గంటల వరకు లక్ష్మినగర్(హుడా) గాయత్రీనగర్, ఆంజనేయనగర్, కేశవ నగర్, బుడగ జంగాల కాలనీ, శ్రీనివాస్ కాలనీల్లో విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

మేడిపల్లి: మేడిపల్లిలోని ప్రధాన రహదారి సంపూర్ణ హోటల్ నుంచి శ్రీసాయి హాస్పిటల్ మెయిన్ రోడ్డులో 33కేవి విద్యుత్ లైన్ మరమ్మతుల కారణంగా శుక్రవారం 11కేవీ ధరణి ఫీడర్ పరిధిలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా ఉండదని అధికారులు తెలిపారు. ప్రభావిత ప్రాంతాలు శ్రీనివాస్‌నగర్, సాయిరాంనగర్, వినాయక్‌నగర్, కమలానగర్(సంపూర్ణ హోటల్ బ్యాక్‌సైడ్) తదితర ప్రాంతాల్లో కరెంటు ఉండదని ఏఈ ప్రదీప్‌కుమార్ తెలిపారు.

బోడుప్పల్ కమిషనర్‌గా వేణుగోపాల్‌రెడ్డి

బోడుప్పల్: బోడుప్పల్ నగర పాలక సంస్థ కమిషనర్‌గా జి.వేణుగోపాల్‌రెడ్డిని నియమిస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. వేణుగోపాల్‌రెడ్డి ప్రస్తుతం బండ్లగూడ జాగీర్ కమిషనర్‌గా పనిచేస్తుండగా బుధవారం రాత్రి బోడుప్పల్‌కు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. సోమవారం ఆయన బోడుప్పల్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించనున్నారు. ప్రస్తుతం బోడుప్పల్ ఇన్‌చార్జి కమిషనర్‌గా నాగారం కమిషనర్ వాణిరెడ్డి బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసుల పంపిణీ

మల్లాపూర్: నాచారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం నాచారం ప్రభుత్వం పాఠశాలలో విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు, పలకలను పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా నాచారం ఇన్‌స్పెక్టర్ నందీశ్వర్‌రెడ్డి హాజరై విద్యార్థులకు వాటిని అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు అరుణ్ కుమార్, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యక్షులు నల్ల రాధాకృష్ణ, రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి బుదాని సదానందం, కార్యనిర్వాహక కార్యదర్శిగా కనుకుంట్ల విజయ్ కుమార్, సభ్యులు అమరేందర్‌రావు, రమేష్, రామకృష్ణ తదితరులు ఉన్నారు.

కట్టమైసమ్మ ఆలయంలో అన్నదానం

కుషాయిగూడ: మీర్‌పేట్–హెచ్‌బీకాలనీ, ఇందిరానగర్‌లోని కట్టమైసమ్మ ఆలయంలో ఆషాఢమాసం, సంకట చతుర్థశిని పురస్కరించుకొని గురువారం సాక్షి గణపతి సేవాసమితి ప్రతినిధులు అన్నదానం చేశారు. కార్పొరేటర్ ప్రభుదాస్ ముఖ్య అతిథిగా హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అన్నదాత కళ్యాణచక్రవర్తి, సేవాసమితి సలహాదారుడు జలగం వెంకటేష్, నరేష్ ముదిరాజ్, నరేందర్, జంగిటి శ్రీనివాస్, రాజు, మురళీధర్, సప్పిడి శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య పరీక్షలు



అల్వాల్: అల్వాల్‌లోని సప్తగిరి కాలనీలోని శ్రీపోచమ్మ మహంకాలమ్మ దేవాలయం సమీపంలో గురువారం హైదరాబాద్ ఆర్చ్ డియోసెస్ సోషల్ సర్వీసెస్ సొసైటీ నిర్వాహకులు డైరెక్టర్ ఫాదర్ మాదాసు ఆంథోని సూచనల మేరకు ముత్తూట్ ఎం జార్జ్ ఫౌండేషన్ సంస్థ హైదరాబాద్ వారి సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా కిడ్నీ, గుండె, లివర్, షుగర్ పరీక్షలతోపాటు బీపీ తదితర పరీక్షలు నిర్వహించారు.

బోనాల పండగకు ఏర్పాట్లు

మల్కాజిగిరి: మల్కాజిగిరిలో ఈ నెల 16, 17వ తేదీల్లో జరిగే బోనాల జాతర సందర్భంగా అన్ని ఏర్పాట్లు చేస్తామని మల్కాజిగిరి సర్కిల్ డీసీ రాజు తెలిపారు. గురువారం మహంకాళి ఉజ్జయిని అమ్మవారి దేవాలయం వద్ద అన్ని విభాగాల అధికారులు, దేవాలయ కమిటీ సభ్యులతో సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయాల వద్ద రహదారుల మరమ్మతులు, ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు, విద్యుత్ దీపాల ఏర్పాట్లు చేస్తామన్నారు. అన్ని విభాగాల అధికారులు సహకరించాలని కోరామన్నారు. కార్పొరేటర్ శ్రవణ్, డీఐ జగన్నాథ్, ఎస్ఐ కృష్ణమల్, డీజీఎం అశ్రిత, వేణుగోపాల్, దేవాలయ కమిటీ సభ్యులు సత్యనారాయణగౌడ్, మండల రాధాకృష్ణయాదవ్, శ్రీనివాస్‌గౌడ్, రామక్రిష్ణ, నారాయణగౌడ్, మహేందర్, బాలచందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



కుషాయిగూడలో బాబూ జగ్జీవన్‌రాం చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి



నేరేడ్‌మెట్‌లో బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు

బాబూ జగ్జీవన్‌రామ్‌కు నివాళి

అణగారిన వర్గాల అభ్యున్నతికి ఎంతో కృషి చేసిన మహనీయుడు భారత మాజీ ఉపప్రధాని బాబూ జగ్జీవన్‌రాం వర్ధంతి సందర్భంగా నివాళులర్పించారు. దేశానికి ఆయన చేసిన సేవలు మరువలేనివని, ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. వివిధ ప్రాంతాల్లో జగ్జీవన్‌రామ్ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.



చిలుకానగర్‌లో బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ గీత, షెడ్యూల్డ్ కులాల సేవా సంఘం ప్రతినిధులు

అన్నికాలనీల్లో మౌలిక వసతులు

- అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు
- త్వరగా పనులు పూర్తి చేయాలి
- ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావు



నేరేడ్‌మెట్‌లో అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు

అల్వాల్: మల్కాజిగిరి నియోజకవర్గంలో అన్నికాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. గురువారం నేరేడ్‌మెట్ డివిజన్ పరిధిలోని బ్యాంక్ కాలనీలో రూ.20 లక్షలతో నిర్మించనున్న ఆర్‌సీసీ పైపులైన్ నిర్మాణ పనులు, మధురానగర్‌లో రూ.45 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను స్థానిక కార్పొరేటర్ మీనా ఉపేందర్‌రెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం మధురానగర్ పార్కులో స్కూల్ విద్యార్థులతో కలిసి మొక్కల నాటారు. కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్, నాయకులు ప్రసాద్, జీఎస్‌వీ సతీష్‌కుమార్, పిట్టల శ్రీనివాస్, చెన్నారెడ్డి, శివ, యాదగిరి, చిత్ర గోకుల్, రాజు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలపై ఆరా..

అల్వాల్ డివిజన్ పరిధిలోని బీహెచ్‌ఎల్ గేటు వద్ద కొనసాగుతున్న బాక్స్‌డ్రైన్ పనులను మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావు, స్థానిక కార్పొరేటర్ చింతల శాంతిశ్రీనివాస్‌రెడ్డి గురువారం పరిశీలించారు. అనంతరం రంగదాంనగర్, కిష్టమ్మ ఎన్‌క్లేవ్ తదితర ప్రాంతాల్లో పర్యటించి స్థానిక సమస్యలపై ఆరా తీశారు. కాలనీవాసులు కెప్టెన్ పి.లక్ష్మయ్య, సుధాకర్‌రెడ్డి, హనుమంతరెడ్డి, రాంబాబు, యాదగిరి, శివకృష్ణ, రాధ, మహేశ్వరి, స్వాతి, అనుష, శిరీష, మాధవి, ఆచార్యులు సాయి పంతులు పాల్గొన్నారు.

సీఫెల్ కాలనీలో..

మల్కాజిగిరి: సీఫెల్ కాలనీలో సిద్ది వినాయక దేవాలయ నిర్మాణ పనులు గురువారం ప్రారంభమయ్యాయి. ముఖ్య అతిథిగా మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు హాజరయ్యారు. కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్, ఆలయ కమిటీ చైర్మన్ సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్ అనంత సరస్వతీనగర్ కాలనీలో రూ.96 లక్షలతో చేపట్టే సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, స్థానిక కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్‌తో కలిసి ప్రారంభించారు. డీఈ లౌక్య, ఏఈ శ్రీకాంత్, వీఐ రజనీకాంత్, నాయకులు జగదీష్‌గౌడ్, జీఎస్వీ సతీష్‌కుమార్, సత్యమూర్తి, పిట్ల శ్రీనివాస్, బాబు, సత్యనారాయణ, సంపత్ పాల్గొన్నారు.



ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్‌లో సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తూ..

ఈటల రాజేందర్‌కు శుభాకాంక్షలు



మౌలాలి: బీజేపీ రాష్ట్ర ఎన్నికల కమిటీ చైర్మన్‌గా ఈటల రాజేందర్ నియమితులైనందుకు గురువారం మౌలాలి కార్పొరేటర్ గున్నాల సునీతాశేఖర్‌యాదవ్ ఆయనను కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. మైలార్‌దేవ్‌పల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి, శివగౌడ్, నటరాజ్, ఉన్నారు.

సమస్యలను వెంటనే పరిష్కరించాలి

మల్లాపూర్: నాచారం వార్డు కార్యాలయంలో ప్రజల నుంచి ఫిర్యాదు అందిన వెంటనే సమస్యను 24 గంటలలోపే అధికారులు పరిష్కరిస్తున్నారని జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యులు, నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజెన్‌శేఖర్ అన్నారు. గురువారం నాచారం వార్డు కార్యాలయం అధికారుల పనితీరుపై కార్పొటర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఫిర్యాదుదారుల నుంచి స్వయంగా వినతులను తీసుకుని సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. భవానీనగర్‌లో బిడ్జి నిర్మాణానికి రూ.94 లక్షలు మంజూరయ్యాయని అధికారులు సమన్వయంతో పనులు చేపట్టాలని ఏఈ లింగారావుతో పేర్కొన్నారు. వర్క్‌ఇన్‌స్పెక్టర్ విజయ్ కుమార్, న్యాక్ ఇంజనీర్ అశ్విని తదితరులు పాల్గొన్నారు.

జోనల్ కమిషనర్‌ను కలిసిన కార్పొరేటర్

నాచారం రైతు బజార్‌లో ఖాళీ స్థలంలో మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మించాలని కోరుతూ ఈస్ట్ జోనల్ కమిషనర్ పంకజకు నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజెన్‌శేఖర్ వితని పత్రం అందజేశారు.

శ్రీశ్రీనివాస ఆఫీసర్స్ కాలనీలో కార్పొరేటర్ పర్యటన

కాప్రా: కాప్రా డివిజన్ శ్రీశ్రీనివాస ఆఫీసర్స్ కాలనీలో గురువారం కార్పొరేటర్ స్వర్ణరాజ్ పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీలో చిన్నపాటి వర్షానికే రోడ్లు అధ్వానంగా మారుతున్నాయని, వెంటనే పరిష్కరించాలని కాలనీవాసులు కోరారు. స్పందించిన కార్పొరేటర్ సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. కాలనీవాసులు శంకర్‌రావు, ఇంద్రారెడ్డి, సుభాష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పథంలో మల్లాపూర్



మల్లాపూర్ పాదయాత్ర చేస్తున్న ఎమ్మెల్యే సుభాష్‌రెడ్డి తదితరులు

మల్లాపూర్: ఉప్పల్ నియోజకవర్గంలో మల్లాపూర్ డివిజన్ అభివృద్ధి పథంలో ముందుందని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి అన్నారు. గురువారం డివిజన్‌లో రెండో రోజు పాదయాత్రను గోకుల్ నగర్, బాబానగర్, దత్తాత్రేయనగర్, శక్తిసాయినగర్‌లో నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్లు ధన్‌పాల్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మల్లాపూర్ డివిజన్ అధ్యక్షుడు పల్లా కిరణ్‌కుమార్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి వాసుదేవ్‌గౌడ్, బోదాసు లక్ష్మీనారయణ తదితరులు పాల్గొన్నారు.

జైలు నుంచి విడుదలైన మావోయిస్టు నేత

కుషాయిగూడ: మాజీ ఎంపీ మాగంటి సుబ్బరామిరెడ్డి హత్య కేసులో నిందితుడిగా జైలుశిక్ష అనుభవిస్తున్న మావోయిస్టు నేత సి.వెంకట బాలగణేష్ బుధవారం చర్లపల్లి జైలు నుంచి విడుదలైనట్లు గురువారం జైలు అధికారులు తెలిపారు. అండర్ ట్రయల్ ఖైదీగా 28 సంవత్సరాలకు పైగా శిక్ష అనుభవించిన ఆయనకు కోర్టు నెల రోజుల తాత్కాలిక బెయిల్ మంజూరు చేయడంతో బుధవారం చర్లపల్లి జైలు నుంచి విడుదలయ్యాడు. ఒంగోలు పోలీసుస్టేషన్ పరిధిలో 1995లో జరిగిన హత్య కేసులో అరెస్టయి జీవిత ఖైదీగా శిక్ష అనుభవిస్తున్నాడు. ఈ క్రమంలో పలుమార్లు క్షమాభిక్ష కోసం అప్పీలు చేసుకోగా రాష్ట్ర ప్రభుత్వం క్షమాభిక్ష ప్రసాదించింది. కానీ కేంద్ర సీబీఐ పరిధిలో ఉండటంతో క్షమాభిక్ష అమలుకు నోచుకోలేదు. ఈ క్రమంలో ఆయన హైకోర్టును ఆశ్రయించగా నెల రోజుల తాత్కాలిక బెయిల్ మంజూరు చేస్తూ తీర్పునిచ్చింది.

ఆలోచనలే విజయానికి సోపానాలు



కల్చరల్ ఫెస్ట్‌లో మాట్లాడుతున్న ప్రొఫెసర్ నాగేష్

రామంతాపూర్: ఆత్మవిశ్వాసంతో కూడిన మంచి ఆలోచనలే విజయానికి సోపానాలుగా నిలుస్తాయని ఉస్మానియా యూనివర్సిటీ అకాడమిక్ డైరెక్టర్ ప్రొఫెసర్ బి.నగేష్ అన్నారు. గురువారం స్థానిక ఆరోరా పీజీ కళాశాలలో నిర్వహించిన టెక్నో కల్చరల్ ముగింపు సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశలోనే తమకు ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకొని ఎదురయ్యే అవరోధాలను అధిగమించి విజయాలు సాధించేందుకు సిద్ధం కావాలన్నారు. ఈ సందర్భంగా సినీనటులు మేఘన, సాయితేజ, తివారి తమ ఆటపాటలతో అలరించారు. కార్యక్రమంలో ఆరోరాల సెక్రటరీ డాక్టర్ నిమ్మటూరి రమేష్‌బాబు, అనుదీప్, డైరెక్టర్ డాక్టర్ ఎం.మాధవి, డాక్టర్ సతీష్ కుమార్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికీ తిరుగుతూ సమస్యలపై ఆరా

మౌలాలి: మౌలాలి డివిజన్ సాయినాథపురం నుంచి లక్ష్మీనగర్, సుధానగర్, పీవీ కాలనీలో గురువారం కాలనీ నేస్తం – కాంగ్రెస్ హస్తం పేరుతో డీసీసీ అధ్యక్షులు నందికంటి శ్రీధర్ కాంగ్రెస్ నేతలతో కలిసి ఇంటింటికీ తిరుగుతూ సమస్యలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో నాయకులు వెంకటేష్‌యాదవ్, వంశీ ముదిరాజ్, వినోద్‌యాదవ్, శ్యామ్, దేవసహాయం, కిరణ్, రహీముద్దీన్, ఎల్లం, అలీ, ఇసాక్, రాంచందర్, శ్రీనివాస్‌గౌడ్, రాములు, శంకర్, మహేందర్‌గౌడ్, విఠల్, కృష్ణగౌడ్, పవన్, వాసు, ప్రవీణ్, బాలకృష్ణ తదతరులు పాల్గొన్నారు.



మౌలాలిలో సమస్యలను తెలుసుకుంటున్న డీసీసీ అధ్యక్షుడు శ్రీధర్

నాణ్యత ప్రమాణాలు పాటించాలి

కుషాయిగూడ: అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలని కార్పొరేటర్ ప్రభుదాస్ సూచించారు. హెచ్‌బీకాలనీ, కృష్ణానగర్ కాలనీలో తాగునీటి పైప్‌లైన్ పనులను గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనులు పూర్తయితే నీటి సమస్య పూర్తిస్థాయిలో పరిష్కారం అవుతుందన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పనులు సకాలంలో పూర్తి చేయాలన్నారు. మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్‌రెడ్డి, కాలనీ అధ్యక్షుడు సుఖేందర్‌రెడ్డి, మల్లారెడ్డి, పూస రమేష్, నరేందర్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలపై తక్షణం స్పందించాలి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి

హబ్సిగూడ: హబ్సిగూడలోని క్యాంపు కార్యాలయంలో గురువారం ఉప్పల్ సర్కిల్ పరిధిలోని అన్ని విభాగాల అధికారులతో కలిసి ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉప్పల్ సర్కిల్ పరిధిలోని అన్ని డివిజన్లలో పూర్తిచేసిన అభివృద్ధి పనులు, జరుగుతున్న పనులు, చేపట్టబోయే పనులను ప్రజలకు వివరించాలన్నారు. ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులపై అధికారులు తక్షణం స్పందించి క్షేత్రస్థాయిలో వాటిని పరిష్కరించాలని ఆదేశించారు. జలమండలి డ్రైనేజీ సమస్యలపై మరింత శ్రద్ధతో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. వర్షాకాలం నేపథ్యంలో దోమలు విజృంభించకుండా చర్యలు తీసుకోవాలని శానిటేషన్, ఎంటమాలజీ విభాగం అధికారులకు, సిబ్బందిని ఆదేశించారు. శనివారం నుంచి డివిజన్ల వారీగా నిర్వహించే పబ్లిక్ ఇంటరాక్షన్, పాదయాత్రలో అధికారులు హాజరై ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ అరుణకుమారి, కార్పొరేటర్ బన్నాల గీతప్రవీణ్, ట్రాఫిక్, జీహెచ్ఎంసీ, విద్యుత్, జలమండలి, వివిధ శాఖల అధికారులు, బీఆర్ఎస్ నాయకులు గడ్డం రవికుమార్, రఘుపతిరెడ్డి, సంతోష్‌రెడ్డి, నర్సింగ్‌రావు, నరేష్ ముదిరాజ్, మధుసూదన్‌రెడ్డి, వంశీ ముదిరాజ్, శివ, లక్ష్మీనారాయణ, నాగిరెడ్డి, లోకేష్, లింగానాయక్, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల్‌లో ట్రీ ట్రాన్స్‌లొకేట్



ఉప్పల్ భగాయత్‌లో ట్రీ ట్రాన్స్‌లొకేట్ చేస్తూ..

ఉప్పల్: వృక్షోరక్షతి రక్షిత: అన్న పదాన్ని గ్రేటర్ అధికారులు నిజం చేశారు. ఉప్పల్ స్వరూప్‌నగర్ కాలనీలో ఉన్న మహా వృక్షాన్ని ఇంటికి అడ్డుగా ఉందని తొలగించే ప్రయత్నం చేశారు. ఇంటి యాజమాని అందుకు కావాల్సిన పనులు మొదలుపెట్టారు. చెట్టు కొమ్మలను దాదాపు కొట్టేశారు. చెట్టు మానును సైతం పూర్తిగా తొలగించడానికి 4వ తేదీన సిద్ధమయ్యారు. సమాచారం అందుకున్న స్థానిక కాలనీ అధ్యక్షుడు కృష్ణమాచారి, స్థానికులు 'సాక్షి' దృష్టికి తీసుకురావడంతో ఉన్నతాధికారులకు, అటవీ శాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. రంగంలోకి దిగిన అధికారులు చెట్టును కొట్టేయకుండా అడ్డుకున్నారు. అనంతరం ఇంటి యాజమాని అభ్యర్థన మేరకు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ బయోడైవర్సిటీ అధికారులు ట్రీట్రాన్స్‌లొకేట్‌కు అయ్యే ఖర్చులను ఇంటి యాజమాని నుంచి తీసుకుని గురువారం వృక్షాన్ని ఉప్పల్ భగాయత్‌లో ట్రాన్స్‌లొకేట్‌ను విజయవంతంగా పూర్తిచేశారు. దీంతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. వృక్షానికి పునర్జన్మ అని పలువురు కొనియాడారు.

ప్రభుత్వ స్థలంలో అక్రమంగా షట్టర్లు



కమిషనర్‌కు వినతి పత్రం అందజేస్తున్న కాలనీవాసులు

బోడుప్పల్: శ్రీసాయినగర్ మెయిన్ రోడ్డులోని సబ్‌స్టేషన్ వద్ద ప్రభుత్వ స్థలంలో అక్రమంగా నిర్మిస్తున్న షట్టర్లపై చర్యలు తీసుకోవాలని కోరుతూ గురువారం ఆ కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు గురువారం కమిషనర్ వాణిరెడ్డి, మేయర్ బుచ్చిరెడ్డికి వినతి పత్రం అందజేశారు. అనంతరం కాలనీ అధ్యక్షుడు అబ్రహం లింకన్ మాట్లాడుతూ ప్రభుత్వ స్థలంలో ఎలాంటి అనుమతులు లేకుండా రాత్రికి రాత్రే షెడ్లు నిర్మిస్తున్నారన్నారు. అధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఫెడరేషన్ అధ్యక్షుడు చంచల నర్సింగ్‌రావు, కాలనీ ప్రతినిధులు సూర్యనారాయణ, రాంమూర్తి, మనోహర్, ప్రభాకర్, వెంకటయ్య, ఎల్లయ్య, రాజేశ్వరి, జయలక్ష్మి, సునీత, తరంగిని మహేష్, కిశోర్, అజయ్ పాల్గొన్నారు.

అర్హులైన వారికి రేషన్‌కార్డులు ఇవ్వాలి

మల్కాజిగిరి: అర్హులైన వారికి రేషన్‌కార్డులు ఇవ్వాలని మల్కాజిగిరి సీపీఎం మల్కాజిగిరి మండల కార్యదర్శి కృపాసాగర్ డిమాండ్ చేశారు. ఉప్పల్ సివిల్ సప్లై కార్యాలయం వద్ద జరిగిన ధర్నాకు మల్కాజిగిరి నుంచి తరలివెళ్లారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది సంవత్సరాలైనా అర్హులకు రేషన్ కార్డులు అందలేదన్నారు. రేషన్ కార్డులో చేర్పులు, మార్పులకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నా వాటిని పరిశీలించే అవకాశం కల్పించలేదన్నారు.

ఉప్పల్‌లో నకిలీ కరెన్సీ ముఠా అరెస్టు



నిందితులను చూపిస్తున్న పోలీసులు

ఉప్పల్: నల్ల పేపర్లను కరెన్సీగా మారుస్తామని మోసం చేస్తున్న నకిలీ కరెన్సీ ముఠాను మల్కాజిగిరి ఎస్‌వోటీ, ఉప్పల్ పోలీసులు అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించిన ఘటన గురువారం చోటు చేసుకుంది. వివరాలు.. ఇన్‌స్పెక్టర్ గోవిందర్‌రెడ్డి వివరాల ప్రకారం.. కృష్ణ జిల్లాకు చెందిన యేషాల కామేశ్వర్‌రావు(47) ఉప్పల్ విజయపురి కాలనీలో నివాసముంటున్నాడు. సరూర్‌నగర్ బంగారు మైసమ్మ దేవాలయ ప్రాంతానికి చెందిన నానావత్ శంకర్(47) ఆటో డ్రైవర్. అంబర్‌పేటకు చెందిన ఎండీ సత్తార్(41) చేపల వ్యాపారి. అంబర్‌పేట బాపూనగర్‌కు చెందిన గులామ్ సయ్యద్(60) నలుగురు ముఠాగా ఏర్పడి రోజుకో అడ్డా ఏర్పాటు చేసుకొని అమాయకులను మోసం చేస్తున్నారు. గురువారం ఉప్పల్ రాజలక్ష్మీ థియేటర్ వద్ద అడ్డా ఏర్పాటు చేశారు. నల్ల కాగితాలను రూ.500 నోటు సైజ్‌లో కట్‌చేసి 100 పేపర్లను కట్టలుగా కట్టి బ్యాగ్‌లో ఉంచుకుంటారు. ఐపో ద్రావణం, ఐయోడిన్ ద్రావణంలో రూ.500 నోట్‌ను ముంచగానే నల్లగా మారిపోతుంది. మారిన నోటును ఆరబెట్టి పథకం ప్రకారం ముందుగానే జేబులో పెట్టుకుంటారు. వారి వద్దకు వచ్చిన వారికి నల్ల పేపరు కట్టను చూపిస్తూ వీటిని రూ.500గా మార్చుకోవచ్చని చెబుతారు. దగ్గర ఉంచుకున్న ఒరిజినల్ రూ.500 లను ద్రావణంలో ముంచి చూపించి నమ్మిస్తారు. అనంతరం రూ.500కు మూడు నల్ల కాగితాలు, ద్రావణం అందజేస్తారు. మల్కాజిగిరి ఎస్‌వోటీ, ఉప్పల్ పోలీసులు దాడిచేసి నలుగురిని అదుపులోకి తీసుకుని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. మూడు కట్టల నల్లరంగు కాగితాలు, రూ.2,500 నగదు, కారు, ఏడు సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.